డబ్ల్యూటీఓ నుంచి కూడా అమెరికా నిష్క్రమణ

ట్రంప్ బెదిరింపు

వాషింగ్టన్: ఇప్పటి వరకూ పారిస్ పర్యావరణ పరిరక్షణ ఒప్పందం, ఇరాన్‌తో కుదుర్చుకున్న అణు ఒప్పందాల నుంచి వైదొలగిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తన నిష్క్రమణ పర్వంలో తాజాగా ప్రపంచ వాణిజ్య సంస్థ నుంచి కూడా తప్పుకుంటామని బెదిరించారు. ప్రపంచ దేశాల వాణిజ్యం విషయంలో సక్రమంగా వ్యవహరించకపోతే తాము ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీఓ) నుంచి వైదొలగుతామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. రెండో ప్రపంచ యుద్ధానంతరం ఏర్పడిన బహుళైచ్ఛిక వాణిజ్య వ్యవస్థ అయిన ప్రపంచ వాణిజ్య సంస్థ ఏర్పాటులో అమెరికా కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే. ట్రంప్ వరుసగా ప్రకటిస్తున్న రక్షణాత్మక విధానాలు వాణిజ్య పోరుకు తెరతీస్తున్న నేపథ్యంలో వాణిజ్య వివాదాల పరిష్కారానికి ఈ సంస్థ కృషి చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పుడు అమెరికా సహాయ నిరాకరణతో ఈ సంస్థ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. డబ్ల్యూటీఓలో ఇటీవల పదవీ విరమణ చేసిన ఒక న్యాయమూర్తి పునర్నియామకాన్ని ట్రంప్ సర్కారు తిరస్కరించటంతో ఈ సంస్థ వాణిజ్య వివాదాల పరిష్కార సామర్థ్యాన్ని కోల్పోతోందన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

ఈయూ కూడా చైనా వంటిదే..

ఐరోపా కూటమి కూడా చైనా వలే చెడ్డదేనని, అయితే కొంత తక్కువ స్థాయికి చెందిందని ట్రంప్ వ్యాఖ్యానించారు. అమెరికన్ కార్ల దిగుమతులపై ఐరోపా కూటమి సుంకాలు విధించిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తమ వస్తువులపై అదనంగా విధించిన దిగుమతి సుంకాలను అమెరికా తగ్గిస్తే తాము అమెరికన్ కార్లపై విధించిన సుంకాలను తగ్గించే అంశాన్ని పరిశీలిస్తామని ఐరోపా కూటమి వెల్లడించింది. అయితే కేవలం అది మాత్రమే చాలదని ట్రంప్ ఒక మీడియా సంస్థకిచ్చిన ఇంటర్వ్యూలో స్పష్టం చేశారు.

ఇరాన్ అణు ఒప్పందానికి కట్టుబడే వుంది : ఐఏఈఏ

వియన్నా: అమెరికా నేతృత్వంలోని ఆరుదేశాల కూటమితో కుదుర్చుకున్న అణుఒప్పందంలోని నియమ నిబంధనలకు ఇరాన్ ఇప్పటికీ కట్టుబడి వ్యవహరిస్తోందని అంతర్జాతీయ అణుశక్తి సంస్థ (ఐఏఇఏ) స్పష్టం చేసింది. ఈ ఒప్పందం నుండి అమెరికా వైదొలగి, ఇరాన్‌పై ఆంక్షలు పునరుద్ధరించిన తరువాత దీని భవితపై అనిశ్చితి కొనసాగుతున్న నేపథ్యంలో ఐఏఇఏ తన నివేదికలో ఈ విషయాన్ని వెల్లడించటం గమనార్హం. ఇరాన్‌లో అణు కార్యక్రమాలు కొనసాగుతున్న అన్ని ప్రదేశాలను సందర్శించేందుకు తమకు వెసులుబాటు లభించిందని ఐఏఇఏ తన తాజా నివేదికలో పేర్కొంది. అయితే ఈ ప్రాంతాలను పరిశీలించటానికి తమకు సమయానుకూలంగా ఇరాన్ సహకరించటం అత్యంత ప్రధానమని ఐఏఇఏ వ్యాఖ్యానించింది. ఇరాన్‌లో శుద్ధి చేసిన యురేనియం, భారజల నిల్వలు గత నివేదికలో పేర్కొన్న మొత్తం కంటే కొద్దిగా పెరిగినప్పటికీ ఒప్పందం పరిధిలోనే వున్నాయని వివరించింది. తమ దేశ ప్రయోజనాలకు ఉపయోగపడని అణు ఒప్పందాన్ని పక్కన పెట్టేందుకు తాము సిద్ధంగా వున్నామని బుధవారం నాడు ఇరాన అధినేత ఆయతుల్లా ఖొమేనీ ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఈ ఒప్పందం విషయంలో ఐరోపా కూటమితో చర్చలు కొనసాగుతాయని ఆయన వివరించారు.

పంచాయతీ కార్యదర్శుల పోస్టుల భర్తీకి మార్గదర్శకాలు జారీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర వ్యాప్తంగా 9,355 జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పోస్టుల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. దానికి సంబంధించిన విధివిధానాలను సర్కారు ప్రకటించింది. మొత్తం పోస్టుల్లో మహిళలకు 3158 పోస్టులు రిజర్వ్ చేశారు. జిల్లాల వారిగా ఖాళీలను ప్రకటించారు. జిల్లాల వారిగా రిజర్వేషన్లతో పోస్టుల సంఖ్యను తెలిపారు. పరీక్ష విధానం, పూర్తి వివరాలను ప్రభుత్వం వెబ్‌సైట్లో పొందుపరిచారు. ఆన్‌లైన్ దరఖాస్తు గడువు సెప్టెంబర్ 3 నుంచి సెప్టెంబర్ 12 వరకు ఉంటుందని పంచాయతీరాజ్ అధికారులు తెలియజేశారు. అదే నెల మూడు నుంచి 11 వరకు ఫీజు చెల్లించేందుకు అవకాశం కల్పించారు. సాధారణ అభ్యర్థులకు రూ. 800 ఫీజు చెల్లించాల్సి ఉండగా. ఎస్సీ, ఎస్టీ, బీసీలు, వికలాంగులకు మాత్రం రూ. 400 చెల్లిస్తే సరిపోతుందని మార్గదర్శకాల్లో ప్రభుత్వం తెలియజేసింది.

వ్యవసాయ శాఖ కమిషనర్‌గా రాహుల్‌బొజ్జా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వ్యవసాయ శాఖ కమిషనర్‌గా రాహుల్‌బొజ్జా శుక్రవారం బషీర్‌బాగ్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభాగాల వారీగా అధికారులతో మాట్లాడి వ్యవసాయ శాఖను బలోపేతం చేస్తానని చెప్పారు. వ్యవసాయ కుటుంబ నేపథ్యం లేకున్నా ఎస్సీ, ఎస్టీల జీవన విధానం, స్థితిగతులపైన పూర్తి అవగాహన ఉన్నదని చెప్పారు.

అధికార బలంతో జరిగే బలనిరూపణ

- ప్రగతినివేదన సభపై డీకే అరుణ విమర్శ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

అధికార బలంతో టీఆర్ఎస్ బలనిరూపణ సభను నిర్వహిస్తోందని కాంగ్రెస్ ఎమ్మెల్యే డీకే అరుణ విమర్శించారు. సభకు భారీగా జనాన్ని తరలించి టీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని కేసీఆర్ కలలు కంటున్నారని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా టీఆర్ఎస్ ఓటమి ఖాయమన్నారు. శుక్రవారం సీఎల్పీ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో టీఆర్ఎస్ నేతలను ఇంటికి పంపించడానికి ప్రజలు ఎదురు చూస్తున్నారని చెప్పారు. అధికార దుర్వినియోగం చేసి 25 లక్షల మంది సభ అంటున్నారని, జనమంతా తమ వెంట ఉన్నారని చూపెట్టి ఓట్లు అడిగే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వంపై, ప్రజలపై టీఆర్ఎస్ విశ్వాసం లేదని, అందుకే ముందస్తు కోసం రూ 300 కోట్లు పెట్టి సభ నిర్వహిస్తున్నారని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో రూ 69వేల కోట్ల అప్పును కేసీఆర్‌కు రూ 2 లక్షల 21వేల కోట్ల అప్పు చేసిందన్నారు. ఇప్పటికీ 16 మంది ముఖ్యమంత్రులు చేయని అప్పును రెండింతలు చేసినందుకా మీ ప్రగతి నివేదన అని నిలదీశారు. రైతు బంధు పథకం పేరుతో ప్రజాధనం పెట్టి ఓట్లు కొనే ప్రయత్నం చేస్తున్నారని, టీఆర్ఎస్ ఎంత మంది జనాన్ని తరలించినా వచ్చేది మాత్రం పార్టీ కార్యకర్తలేనన్నారు.

ప్రగతి నివేదన సభ కాదు.. ప్రజలను మోసం చేసే సభ

- గిరిజన సంఘం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు నిర్వహించేది ప్రగతి నివేదన సభ కాదని, ప్రజలను మోసం చేసే సభ అని గిరిజన సంఘం విమర్శించింది. తెలంగాణ రాష్ట్రం వస్తే గిరిజనులకు మెరుగైన భవిష్యత్తు ఉంటుందని భావిస్తే ఈ నాలుగున్నర సంవత్సరాల్లో దగా చేసిందని ఆవేదన వ్యక్తం చేసింది. ఈ మేరకు శుక్రవారం సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం ధర్మానాయక్ ఒక ప్రకటన విడుదల చేశారు. సమైఖ్య రాష్ట్రంలో గిరిజనులు రిజర్వేషన్లు అందకుండ పోతున్నాయని, ప్రత్యేక రాష్ట్రం వస్తే 12 శాతం రిజర్వేషన్లు పెంచి ఇంటికో ఉద్యోగం కల్పిస్తామని టీఆర్ఎస్ హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. కాని రాష్ట్రంలో 10 శాతం గిరిజనులు ఉంటే కేవలం 6 శాతం మాత్రమే రిజర్వేషన్లు అమలు చేస్తూ విద్య, ఉద్యోగాలతో పాటు అభివృద్ధిలో 4 శాతం గిరిజనులకు నష్టం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సబ్‌ప్లాన్‌కు కేటాయించిన నిధుల్లో 43 శాతం నిధులు కూడా ఖర్చు చేయడం లేదని పేర్కొన్నారు. మూడెకరాల భూమి, 1/70 చట్టం అమలుకు నోచుకోవడం లేదన్నారు . అటవీ భూములను సాగు చేస్తున్న గిరిజనులపై దాడులు చేస్తూ భూములను లాక్కుకుంటున్నారని తెలిపారు. రాష్ట్రంలో 50 లక్షల ఎకరాలను సాగు చేస్తున్న వాటికి పట్టాలు ఇవ్వడం లేదన్నారు. లంబాడీ భాషకు లిపి కల్పించి 3వ తరగతి వరకు మాతృభాషలో విద్యను అందిస్తామని చెప్పి మాట తప్పారని విమర్శించారు. గిరిజన భవన్ కోసం శిలాఫలకం వేసి ఆ మరుసటి రోజునే శిలాపలకం కూడా లేకుండా చేశారన్నారు.

VICEROY HOTELS LIMITED
(CIN: L55101TG1965PLC001048)
రిజిస్టర్డు ఆఫీస్: ప్లాట్ నం.20, సెక్టార్-1, సర్వే నం.64, 4వ అంతస్తు, హుడా టెక్నో ఎన్‌క్లేవ్, హైదరాబాద్ తెలంగాణ--500081,
Website:www.viceroyhotels.in email: secretarial.viceroy@gmail.com
Phone: 91-40-40349999

ప్రకటన

ఏఐఎం నిర్వహణ నోటీసులో ఇచ్చినట్లుగా వ్యాపార నిర్వహణకు సంబంధించి హోటల్ మారియట్ కన్వెన్షన్ సెంటర్, లొయర్ ట్యాంక్ బండ్, గాంధీనగర్, హైదరాబాద్-500080, తెలంగాణ వద్ద సోమవారం, 24 సెప్టెంబర్, 2018న ఉ.11.00గం.లకు వైస్రాయ్ హోటల్స్ లిమిటెడ్ యొక్క సభ్యుల 53వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజిఎం) నిర్వహించబడును. వార్షిక రిపోర్టు 2017-18నుతో నోటీసును ఎలక్ట్రానిక్ విధానం ద్వారా అమోదిత విధానంలో సభ్యులందరికీ వారి నమోదిత చిరునామాలకు పంపడమైనది మరియు ఇతర సభ్యులు వాటి యొక్క కాపీలను భౌతిక పద్ధతిలో కూడా పొందవచ్చును.

ఇందుమూలంగా కూడా ప్రకటన ఇవ్వడమేమనగా కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 91 యొక్క నియామాలను మరియు కంపెనీస్ (మేనేజ్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014 యొక్క రూల్ 10ను అనుసరించి 53వ ఏజిఎం నిమిత్తం కంపెనీ యొక్క సభ్యుల రిజిస్టర్ మరియు షేర్ బదిలీ పుస్తకాలు 21 సెప్టెంబర్, 2018 (ఖఎస్‌టి ఉ.9.00గం.ల) నుండి 23 సెప్టెంబర్, 2018 వరకు (ఖఎస్‌టి సా.5.00గం.ల వరకు) మూసియుండును.

కంపెనీ యొక్క వార్షిక రిపోర్టు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.viceroyhotels.in పై అందుబాటులో వుండును మరియు 23 సెప్టెంబర్, 2018 వరకు అన్ని పనిరోజుల్లో కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీస్ వద్ద ఉ.10.00గం.ల నుండి మ.12.00గం.ల వరకు తనిఖీ నిమిత్తం కూడా అందుబాటులో ఉండునని గమనించగలరు.

ఇ-ఓటింగ్:

కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 108 మరియు దానిలోని వర్తించు రూల్స్‌తో అనుసరించి సదరు నోటీసులో ఇచ్చినట్లుగా అన్ని తీర్మానాలపై ఎలక్ట్రానిక్ విధానం (ఇ-ఓటింగ్) ద్వారా వారి ఓటు హక్కును వినియోగించు సదుపాయాన్ని కంపెనీ దీని సభ్యులకు సంతోషంగా కల్పిస్తున్నది. చట్టపరమైన మరియు న్యాయ మరియు పాలనపర విధానంలో ఇ-ఓటింగ్ ప్రక్రియను నిర్వహించుటకు శ్రీ ఎం రమణా రెడ్డి, ప్రొఫెషనల్ కంపెనీ సెక్రటరీ వారిని బోర్డు నియమించింది. దీనికి సంబంధించిన వివరాలు, కంపెనీల చట్టం, 2013 నియమాలు మరియు రూల్స్‌ను అనుసరించి దిగువ ఇచ్చిన విధంగా ఉన్నాయి.

1. 53వ ఏజిఎం నోటీసు మరియు కంపెనీ యొక్క వార్షిక రిపోర్టు 31.08.2018 నాటికి వాటాలను కలిగియున్న సభ్యులందరికీ పంపదమైనది మరియు ఏజిఎం నోటీసు డిస్పాచ్ తేదీ: 31.08.2018
2. రిమోట్ ఇ-ఓటింగ్ ప్రారంభ తేది మరియు సమయం: 21 సెప్టెంబర్, 2018 (ఖఎస్‌టి ఉ.9.00గం.లకు)
3. రిమోట్ ఇ-ఓటింగ్ ముగింపు తేది మరియు సమయం: 23 సెప్టెంబర్, 2018 (ఖఎస్‌టి సా.5.00గం.లకు)
4. రిమోట్ ఇ-ఓటింగ్ కొరకు కట్ ఆఫ్ తేది: 16 సెప్టెంబర్, 2018
5. ఏజిఎం నోటీసు డిస్పాచ్ తరువాత కంపెనీ యొక్క సభ్యులుగా మారినా మరియు వాటాలను కొనుగోలుచేసిన మరియు కటాఫ్ తేదినాటికి వాటాలను కలిగియున్న ఎవరైనా వ్యక్తి, వార్షిక రిపోర్టులో లభించు ఇ-ఓటింగ్ సూచనాలను రిఫర్ చేసుకోవచ్చును & కంపెనీ యొక్క వెబ్‌సైట్ పై కూడా లభించును, అయితే, ఇ-ఓటింగ్ కొరకు సిడిఎస్‌ఎల్‌తో ఇదివరకే నమోదుచేసుకున్న వ్యక్తి ఓటు హక్కును వినియోగించుటకు ప్రస్తుతమున్న యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందవచ్చును.
6. సభ్యులు గమనించాల్సిందేమనగా
   ఎ. ఎలక్ట్రానిక్ విధానం ద్వారా రిమోట్ ఇ-ఓటింగ్‌కు 23 సెప్టెంబర్, 2018న ఐఎస్‌టి సా.5.00గం.ల తరువాత సిడిఎస్‌ఎల్ ద్వారా అనుమతించబడదు.
   బి. సభ్యులు ఒక్కసారి తీర్మానంపై ఓటింగ్‌చేస్తే, ఆ తరువాత దానిని మార్చుటకు వీలుండదు.
   సి. రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా వారి ఓటు హక్కును వినియోగించుకోని సభ్యులకు ఏజిఎం వద్ద పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్ సదుపాయం అందుబాటులో ఉండును.
   డి. ఏజిఎంకు ముందు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా వారి ఓటు హక్కును వినియోగించుకున్న సభ్యులు ఏజిఎం కూడా హాజరు కావచ్చును కాని మళ్ళీ ఓటుకు అనుమతి ఉండదు.
7. నిర్ణీత పద్ధతి ద్వారా రిమోట్ ఇ-ఓటింగ్ కొరకు ప్రాసెడ్యూర్‌తోపాటుగా ఏజిఎం నోటీసును సభ్యులందరికీ పంపడమైనది మరియు అది కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.viceroyhotels.in పై కూడా లభించును.
8. రిమోట్ ఇ-ఓటింగ్‌కు సంబంధించిన ఏవేని ప్రశ్నలు/ సహకారాధిక విషయంలో, Ms.సోనం జైశ్వాల్, కంపెనీ యొక్క కంపెనీ సెక్రటరీ, కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీస్: ప్లాట్ నం.20, సెక్టర్-1, సర్వే నం.64, హుడా టెక్నో ఎన్‌క్లేవ్, హైదరాబాద్, టిజి-500081, ఫోన్ నం.91-40-23119695, ఇ-మెయిల్: secretarial.viceroy @gmail.com వారిని సభ్యులు సంప్రదించవచ్చును. తదుపరిగా, రిమోట్ ఇ-ఓటింగ్‌కు సంబంధించిన ఏవేని ప్రశ్నలు లేదా సమస్యల విషయంలో ఇ-మెయిల్ helpdesk.evoting@cdslindia.com కు కూడా సభ్యులు వ్రాయవచ్చును.

For Viceroy Hotels Limited
సం/-
సోనం జైశ్వాల్
కంపెనీ సెక్రటరీ

ప్రదేశం: హైదరాబాద్
తేది: 31-08-2018

B2B SOFTWARE TECHNOLOGIES LIMITED
రిజిస్టర్డు ఆఫీస్: 3వ & 4వ అంతస్తు, ఎవిఆర్ టవర్స్, 6-3-1112, వ్యోస్లైడ్ షోరూమ్ వెనుక, సోమాజీగూడ సర్కిల్ దగ్గర, బేగంపేట్, హైదరాబాద్-500016.
Phone: 040 - 23372522, 23375926, Fax: 040 - 233223285
Email id: investorservice@b2bsoftech.com Website: www.b2bsoftech.com
CIN: L72200TG1994PLC018351

24వ వార్షిక సర్వసభ్య సమావేశం, ఇ-ఓటింగ్ సమాచారం మరియు పుస్తక ముగింపు యొక్క ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, తేది 13 ఆగస్టు, 2018 నాటి నోటీసులో పేర్కొన్న వ్యాపార సమీక్ష నిమిత్తం బి2బి సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్ లిమిటెడ్ యొక్క 24వ వార్షిక సర్వసభ్య సమావేశం, శుక్రవారం 28 సెప్టెంబర్, 2018న ఉ.11.00గం.లకు, కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీస: 3వ & 4వ అంతస్తు, ఎవిఆర్ టవర్స్, 6-3-1112, వ్యోస్లైడ్ షోరూమ్ వెనుక, సోమాజీగూడ సర్కిల్ దగ్గర, బేగంపేట్, హైదరాబాద్-500016 వద్ద నిర్వహించబడును, ఎవైతే నోటీసు లో ఇవ్వబడిన ప్రత్యేక వ్యాపారం యొక్క నియమాలకు సంబంధించి, కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 102(1) అనుసరించి దాని అనుబంధ నివేదికతోపాటు వ్యక్తిగతంగా కంపెనీ యొక్క సభ్యులకు పంపించబడిన. వార్షిక సర్వసభ్య సమావేశం యొక్క భౌతిక ప్రకటన, 2017-2018 వార్షిక రిపోర్టు మరియు అటెండెన్స్ స్లిప్‌ను అనుమతించిన విధానంలో సభ్యులకు పంపించుటను 30 ఆగస్టు 2018న పూర్తిచేసింది.

వార్షిక సర్వసభ్య సమావేశపు ప్రకటనలో కవురుచేయబడిన తీర్మాణాలు సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ & డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 44 యొక్క నియమాలతో మరియు సవరించినట్లుగా కంపెనీస్ (మేనేజ్‌మెంట్ & అడ్మినిస్ట్రేషన్) సవరణ రూల్స్, 2015 యొక్క రూల్ 20తో చదువగల కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 108 యొక్క నియమాలతో రిమోట్ ఇ-ఓటింగ్ (వార్షిక సర్వసభ్య సమావేశపు వేదికకు ఇతరత్రా ప్రదేశం నుండి ఓటు వినియోగించు సదుపాయం) ద్వారా మరియు ఇ-ఓటింగ్ ద్వారా కూడా లేదా వార్షిక సర్వసభ్య సమావేశం యొక్క వేదిక వద్ద బ్యాలెట్ ద్వారా ట్రాన్స్‌పార్టేచేయవచ్చును. ఇ-ఓటింగ్ ప్లాట్‌ఫారం సమకూర్చుట కొరకు సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ లిమిటెడ్ ("సిడిఎస్‌ఎల్") యొక్క సేవలను నియోగించుకు కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లు నిర్ణయించారు.

వార్షిక సర్వసభ్య సమావేశం యొక్క ప్రకటన కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.b2bsoftech.com పై మరియు సిడిఎస్‌ఎల్ యొక్క వెబ్‌సైట్ http://evotingindia.com పై అందుబాటులో ఉంటుంది.

రిమోట్ ఇ-ఓటింగ్:

రిమోట్ ఇ-ఓటింగ్ ప్రారంభ తేది: మంగళవారం, 25 సెప్టెంబర్, 2018 (భ.కా.ప్ర) ఉ.9గం.ల నుండి

రిమోట్ ఇ-ఓటింగ్ ముగింపు తేది: గురువారం 27 సెప్టెంబర్, 2018 (భ.కా.ప్ర) సా.5.00గం.లకు. 27 సెప్టెంబర్, 2018న సా.5.00గం.ల తరువాత రిమోట్ ఇ-ఓటింగ్ అనుమతించబడదని దయచేసి గమనించగలరు. సభ్యుల కటాఫ్ తేది అనగా., శుక్రవారం 21 సెప్టెంబర్, 2018 నాటికి సభ్యుల రిజిస్టర్/ డిపాజిటరీస్‌చే నిర్వహించదుచున్న బెనిఫిషల్ ఓనర్స్‌లో ఎవరి పేరైతే రికార్డుచేయబడినదో అట్టి సభ్యులు మాత్రమే రిమోట్ ఇ-ఓటింగ్ లేదా వార్షిక సర్వసభ్య సమావేశం వద్ద పోల్ (బ్యాలెట్) పేపర్ ద్వారా సదుపాయం పొందుటకు అనుమతించబడుదురు. రిమోట్ ఇ-ఓటింగ్ ప్రక్రియను మరియు ప్రశాంతంగా మరియు పారదర్శకత్వ విధానంలో 24వ వార్షిక సర్వసభ్య సమావేశం యొక్క వేదిక వద్ద ఓటింగ్‌కు ప్రస్తుతనైజేచేయుటకు మెసర్స్ డిఎస్‌ఎంఆర్ & అసోసియేట్స్, కంపెనీ సెక్రటరీ, హైదరాబాద్ వారిని బోర్డు ఆఫ్ డైరెక్టర్లు నియమించారు.

ఫలితాలు:

తీర్మాణాల పై ఫలితాలు 24వ వార్షిక సర్వసభ్య సమావేశం ముగిసిన 48 గంటలలోగా ప్రకటించబడుతాయి. ప్రస్తుతనైజర్ రిపోర్టుతోపాటు ప్రకటించబడిన ఫలితాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.b2bsoftech.com పై మరియు సిడిఎస్‌ఎల్ యొక్క వెబ్‌సైట్ http://evotingindia.com పై ఉంచబడును మరియు స్టాక్ ఎక్స్ఛేంజీలకు సమాచారం ఇవ్వబడుతుంది.

సంప్రదించు వివరాలు:

కంపెనీ యొక్క వాటాలు కలిగియున్న మరియు ఏజిఎం ప్రకటన పంపించబడిన తరువాత సభ్యుడైన మరియు కటాఫ్ తేది అనగా., శుక్రవారం 21 సెప్టెంబర్, 2018 నాటికి వాటాలు కలిగియున్న ఎవరైన సభ్యుడు http://evoting@cdslindia.com నకు అభ్యర్థన ఇమెయిల్ పంపించుట ద్వారా యూజర్ నేమ్ మరియు పాస్‌వర్డ్‌ను పొందవచ్చును లేదా 022-22723333 ను సంప్రదించవచ్చును. ఒకవేళ సభ్యుడు ఇ-ఓటింగ్ కొరకు సిడిఎస్‌ఎల్‌లో ఇప్పటికే రిజిస్టరైన అప్పుడు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటు వేయుట కొరకు వారి ప్రస్తుత యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉపయోగించుకోవచ్చును. సమావేశానికి ముందు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా వారి ఓటును వేసిన సభ్యులు, వార్షిక సర్వసభ్య సమావేశంలో పాల్గొనవచ్చును కూడా, కాని వార్షిక సర్వసభ్య సమావేశం వద్ద తిరిగి వారి ఓటు వేయుటకు అనుమతించబడరు.

ఇ-ఓటింగ్‌కు సంబంధించిన ఏవేని వివారణల విషయంలో, దయచేసి హెల్ప్ & ఎఫ్ఎక్యూస్ సెక్షన్‌ను దయచేసి దర్శించగలరు మరియు సిడిఎస్‌ఎల్ యొక్క వెబ్‌సైట్ యొక్క హెల్ప్ సెక్షన్ http://evotingindia.com వద్ద ఇ-ఓటింగ్ అందుబాటులో ఉంటుంది. రిమోట్ ఇ-ఓటింగ్‌కు సంబంధించిన వివారణ లేదా ఇబ్బందులను వీరికి కూడా సంపవచ్చును:

శ్రీ రాకేశ్ దాల్వి, మేనేజర్, ఎ వింగ్, 25వ అంతస్తు, మరాథన్ ఫ్యూచురెక్స్, మఫత్‌లాల్ మిల్ కాంపౌండ్, ఎన్ ఎం జోషి మార్గ్, లోయర్ పారెల్ (ఇ), ముంబయి-400013. ఇమెయిల్ ఐడి: helpdesk.evoting@cdslindia.com ఫోన్ నంబరు: 180022533.

భౌతిక వాటా బదిలీకి సంబంధించిన సెబీ ప్రకటన:

తేది: జూన్ 8, 2018 యొక్క ప్రకటన ఆధారంగా డిమెటెరియలైజ్ రూపంలో మాత్రమే, బదిలీ తప్పనిసరిగా సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ & డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 40 ను సెబీ సవరించింది. ఆ విధంగా డిసెంబర్ 5, 2018 నుండి వర్తిస్తూ డిమెటెరైల్డ్ రూపంలో నిర్వహించబడిన సెక్యూరిటీస్ లేనిదే సెక్యూరిటీస్ బదిలీ కొరకు అభ్యర్థనలు ఆమోదించబడరు.

పుస్తక ముగింపు:

సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ & డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 42తో చదువగల కంపెనీస్ (మేనేజ్‌మెంట్ & అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014 యొక్క రూల్ 10 మరియు కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 91 అనుసరించి, ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, **24వ వార్షిక సర్వసభ్య సమావేశం నిమిత్తం** శుక్రవారం 21 సెప్టెంబర్, 2018 నుండి శుక్రవారం **28 సెప్టెంబర్, 2018** వరకు సభ్యుల రిజిస్టర్ మరియు కంపెనీ యొక్క వాటా బదిలీ పుస్తకాలు మూసివుంటాయి.ఇది **31 ఆగస్టు, 2018**న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లచే చేయబడిన తీర్మాణాలతో అనుసరించి ఉన్నది.

బోర్డు ఆదేశంమేరకు
వి. బాల సుబ్రమణ్యం
ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్
DIN: 06399503

ప్రదేశం: హైదరాబాద్
తేది: 1 సెప్టెంబర్ 2018

గమనిక: సభ్యుడు వార్షిక సర్వసభ్య సమావేశం వద్ద హాజరగుటకు మరియు ఓటువేయుటకు అనుమతించబడుదురు. అతనికి బదులుగా హాజరగుటకు మరియు ఓటు వేయుటకు ప్రాక్సీని నియమించవచ్చును. ప్రాక్సీ కంపెనీ సభ్యుడై ఉండనవసరం లేదు. ఈ విషయంలో ప్రాక్సీ యొక్క ఇనుస్ట్రుమెంట్, వార్షిక సర్వసభ్య సమావేశం ప్రారంభానికి ముందు నలుపై-ఎనిమిది (48)గంటలకు తక్కువ కాకుండా పూర్తిచేసి మరియు సంతకంచేసి, కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీస వద్ద తప్పనిసరిగా స్వీకరించవలెను.

PANKAJ POLYMERS LIMITED
CIN: L24134TG1992PLC014419
రిజిస్టర్డు ఆఫీస్: 'ఇ' ఫ్లాట్, 105, సూర్య టవర్స్, సర్దార్ పటేల్ రోడ్, సికింద్రాబాద్-500 003.
Tel: 040 - 27897743, Email: info@pankajpolymers.com; Website: www.pankajpolymers.com

పుస్తక ముగింపు & ఏజిఎం యొక్క ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, సెబీ (ఎల్ఓడిఆర్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 42 తో చదువగల, కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 91 అనుసరించి, వార్షిక సర్వసభ్య సమావేశం నిమిత్తం శనివారం, 22 సెప్టెంబర్, 2018 నుండి శుక్రవారం, 28 సెప్టెంబర్, 2018 (రెండు రోజులతోసహా) వరకు కంపెనీ యొక్క సభ్యుల రిజిస్టర్ మరియు వాటా బదిలీ పుస్తకాలు ముగిసియుంటాయి.

ఇందుమూలంగా కూడా ప్రకటన ఇవ్వడమేమనగా, నోటీసులో కలిగియున్నట్లు వ్యాపార సమీక్షకు కంపెనీ యొక్క 26వ వార్షిక సర్వసభ్య సమావేశం శుక్రవారం, 28 సెప్టెంబర్, 2018న ఉ.11.00గం.లకు, లయన్స్ భవన్, 1-8-179, లఖాపత్ బిల్డింగ్, హెడ్‌డిఎఫ్‌సి బ్యాంక్ వెనుక, పారడైజ్ సర్కిల్ దగ్గర, సికింద్రాబాద్-500 003, తెలంగాణ వద్ద నిర్వహించబడుతుంది, నోటీసు కంపెనీ యొక్క సభ్యులకు వారి రిజిస్టర్డు చిరునామాలు/ ఇమెయిల్ ఐడిలకు పంపించబడుచున్నది.

సెబీ (ఎల్ఓడిఆర్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 44 మరియు కంపెనీస్ (మేనేజ్‌మెంట్ & అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014 యొక్క రూల్ 20తో చదువగల కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 108 యొక్క నియమాలను అనుసరించి, ఎలక్ట్రానిక్ విధానం ద్వారా వారి ఓటు హక్కును వినియోగించుకొనుటకు సదుపాయం కల్పిస్తుంది.

సెబీ (ఎల్ఓడిఆర్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 44 మరియు కంపెనీస్ (మేనేజ్‌మెంట్ & అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014 యొక్క రూల్ 20తో చదువగల కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 108 అనుసరించి, ఎలక్ట్రానిక్ విధానం ద్వారా వారి ఓటు హక్కు వినియోగించుకొన